# హార్ట్

—తౌనకళ్ళ తేజస్కుమారి

"ఏయ్ రాధీ! నాకు కాలేజీకి టైమయ్యింది. క్విక్!" అంటూ హడావిడిగా అరిచిన ఫణీంద్ర అరుపుకి—

"ఆ! వస్తున్నానండీ ఒక్క-నిమిషం" అంటూ కాఫీ చేసి టిఫిన్‌తో సహా ప్రత్యక్షమయ్యింది రాధ. చిరు చెమటలు పట్టిన అందమయిన రాధ ముఖాన్ని అలానే రెప్ప వేయకుండా చూస్తూ వుండిపోయాడు ఫణీంద్ర.

"ఏమిటండీ! మీరు మరీ కొత్త పెళ్ళికొడుకయిపోతున్నారు! నా ముఖం తర్వాత చూడవచ్చుగాని ముందా టిఫిన్ చేసి కాఫీ త్రాగండి— లేకపోతే కాలేజీకి లేటవుతుంది."

"ఏమిటోయ్! లేటు. లేటు! అయితే అవ్వనీయ్ కొంపలేమీ అంటుకుపోవులే"— అంటూ రాధని దగ్గరకు తీసుకోయాడు ఫణీంద్ర.

బలవంతాన విడిపించుకొని "అబ్బ! ఏమిటండీ మీరు! యిపుడేగా టైమయ్యింది అంటూ క్విక్— క్విక్— అని అరిచారు. ముందు కాఫీ త్రాగండి బాబూ"— అంటూ లోనికి వెళ్ళిపోయింది డ్రెస్ తెచ్చేందుకు.

"మై స్వీట్ డియర్!" అంటూ ఆమె వెళ్ళినవైపే చూస్తూ టిఫిన్ చేయటం ప్రారంభించాడు ఫణీంద్ర.

రాధ యిచ్చిన డ్రెస్ అందుకొని ఒక్క-నిమిషంలో తయారయ్యాడు హుషారుగా. క్రాపు చక్కగా దువ్వి - టై అందంగా బిగించి - ఓకే. అంటూ గడ్డం పట్టుకొని చిరునవ్వుతో చూసిన శ్రీమతిని—ప్రేమపూర్వకంగా హత్తుకొన్న ఫణీంద్ర— "మై స్వీట్ హార్ట్. క్వైట్— ఓకే!" అంటూ గట్టిగా ముద్దు పెట్టుకొన్నాడు.

"యూసిల్లీ!" అంటూ అతనినుంచి విడిపోయిన రాధకి టాటా చెప్పి స్కూటరు స్టార్ట్ చేశాడు ఫణీంద్ర. చిరునవ్వుతోనే చేయి వూపుతూ అతను కనుమరుగయ్యే వరకూ అలా చూస్తూ వుండిపోయింది రాధ.

* * *

ఫణీంద్ర వెళ్ళిపోయాక రాధ ఒంటరిదయిపోయింది. ఏదో దిగులు ఆవరించిందామెలో. పెళ్ళి అయిన వెంటనే దొరకాలా యీ పాడు లెక్చరర్ జాబ్! కొంత కాలం అయినా ఖాళీగా వుంటే హాయిగా గడిపేవారు భారంగా నిట్టూర్చింది రాధ.

పగలంతా ఎంతో భారంగా గడుస్తోంది రాధకు. ఫణీంద్ర కాలేజీకి వెళ్ళిపోయాక టైమ్ ఎలా గడపాలో ఆమెకి తెలియటం లేదు మరి యిక పత్రికలే ఆమెకి శరణ్యం. రోజంతా పత్రికలు— నవల్సు చదువుకుంటూ గడుపుతుంది. సాయంత్రం నాలుగయ్యేసరికి కళ్ళలో వత్తులు పెట్టుకొని— ఫణీంద్ర కోసం ఎదురు చూస్తుంది. అలసటగా కాలేజీనుంచి వచ్చిన భర్తని ఆదరంగా చిరునవ్వుతో ఆహ్వానించి హాట్ కాఫీ అందిస్తుంది. మళ్ళా మర్నాడు తొమ్మిది గంటలయ్యే వరకూ — భర్త సమక్షంలో— యీ ప్రపంచాన్నే మరిచిపోతుంది. కానీ, మళ్ళా అతను కాలేజీ— తను— ఒంటరి— యిది తమ పెళ్ళయిన ఆరు

వేగంగా జరుగుతున్న దినచర్య.

దిగులుగా లోనికి వచ్చిన రాధ ఏవో పత్రికలు తిరగవేస్తోంది. ఎంత ప్రియంగా గడిచిందో, "పోస్టు" అన్న కేకతో వెంగన బయటకు పరిగెత్తింది రాధ. కవరు అందుకొని లోనికొస్తూ చదువుతోంది. అది తన భర్తకి వచ్చిన కవరు. అయినా ఆతృతగా చింపింది.

"నా పై అనే భయాలు వుంచుకోవద్దోయ్! డియర్! నా ఉత్తరం అంత రానప్పుడు పెట్టి నవసరం లేదు విప్పి చదువుకుంటూ" అని పోయిన ఫణీంద్ర అన్న మాటలు.

అప్పటినుంచీ అతని ఉత్తరాలు కూడా చదువుతుంది తను. ఫణీంద్ర అన్నట్లు వారిద్దరిలో భేదాలు లేవు. ఉత్తరం చదవటం ప్రారంభించింది రాధ

మై డియర్ ఫణీంద్రా!

నువ్వు ఇన్నాళ్లా మరిచిపోతావని ఊహించలేకపోయాను. నీ నుంచి రెండు వారాలుగా అసలు ఉత్తరాలు లేవు. కారణం తెలియదు. నువ్వనేవాడివే! "సుధా" నాకు పెళ్ళయితే మాత్రం నిన్ను మరిచిపోతానా" అని! మరి యిప్పుడేమంటావ్? రాధాదేవి నిన్నిలా మార్చేసి వుంటుంది. నన్నింత మరిచిపోయినట్లేనా? ఫణీంద్రా! కాలేజీలో మనం గడిపిన మధురమయిన రోజులు తలుచుకొంటుంటే బాధతో హృదయం బరువెక్కిపోతుంది. ఏం చేయగలం? ఆ రోజులు యిక రావుగా! నీకేం చక్కగా జాబ్ దొరికింది. అనుకూలవతి అయిన భార్య దొరికింది. నన్ను మరిచిపోగలిగావు. కానీ, నిన్ను నేను మరిచిపోగలనా ఫణీంద్రా? మన యిద్దరం కలిసి తీయించుకున్న ఫోటో నీ డైరీలో మొదటి పేజీలో పెట్టుకొన్నానని, రోజుకి ఒకసారయినా దాన్నిలా గుర్తు తెచ్చుకుంటున్నానని రాశావు మరి ఆవిధంగా అయినా నను మరిచిపోకుండా ఉత్తరాలు

# వైద్య సలహాలు

— డా॥ జొన్నలగడ్డ పిచ్చాస్వామి.

ప్ర: పి. మల్లేశమ్, నిర్మల్: నాకు రెండు సంవత్సరాలనుంచీ స్వప్నస్ఖలనాలు జరుగుతున్నవి ఎందరో డాక్టర్ల వద్దకి పోయి ఇంజక్షన్లు మందులు....

జ: మందులకు, యోగులకు తగ్గవు. స్వప్నాలు మానసిక ప్రేరేపితాలు. అట్టి ఆలోచనలకు, ఊహలకు పగ్గాలు వేయండి. కలలు రావు. స్ఖలనం జరుగదు.

ప్ర. బి. పి. రావు శ్రీకాకుళం: నేను రక్తపుష్టిని కోల్పోయితిని. మందులలో నివారణ ఏమైనా ఉన్నదా?

జ: ఆహారంలో పొరపాట్లు వలన. రక్తం క్షీణిస్తే. దివ్యమైన మందులున్నాయి. అత్యవసరంగా రక్తం కావాలంటే. ఇంకొకరి రక్తం ఎక్కించవచ్చు. మీరేం నిస్పృహ చెందనవసరంలేదు

శ్రీకాకుళంలో పెద్ద ఆస్పత్రి వున్నది. అక్కడి వైద్యులతో సంప్రదించండి.

ప్ర: యం. వెంకటేశ్వరరావు, బూరుగడ్డ: నలభై ఏళ్ళ ప్రాయంలో కళ్ళు కనిపించకుండా చత్వారం వస్తుందా?

జ: చత్వారం నలభై ఏళ్ళలో రావచ్చు. దానికి సరిపోయిన అద్దాలు కంటి వైద్య నిపుణుడు ఇస్తాడు అవి ధరిస్తే చాలు —

చత్వారం రాకుండా చేసేందుకు, ఏ జాగ్రత్తలూ లేవు.

రాస్తూ వుంటావు కదూ!

నీ ఉత్తరంకోసం ఎదురు చూసే
నీ
సుధ

— ఉత్తరం చదివిన రాధ హృదయం బరువెక్కింది బాధతో — నిలువునా ఒణికిపోయింది. ఆ వేదనతో ఆమె కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి కళ్ళు తిరిగి పోతుంటే — మంచం మీద వాలి పోయింది దుఃఖంతో.

"ఛీ! తనని ఎంతగా మోసగించాడు ఫణీంద్ర ఏ రహస్యాలు లేవన్నాడు యింతటి ఘోరమయిన రహస్యాన్ని దాచుకొని — "సుధట! సుధ!" ఎంత ఘాటుగా ప్రేమించుకున్నారో! పెళ్ళయినా పాపం ప్రియుణ్ణి వదలలేక ప్రణయాన్నంతా ఒలకబోస్తూ రాసింది ఉత్తరం

"ఛీ ఛీ! ఎందుకు వీళ్ళ చదువులు సంస్కారం లేకపోయాక. తనని ఎంతగానో ప్రేమిస్తున్నాడని తననే సర్వంగా భావిస్తున్నాడని—తను ఇంతకాలం మోసపోయింది. ఎంత మోసంచేశాడు ఫణీంద్ర! అసలు యీ మొగజాతే ఇంత, వాళ్ళ బుద్ధే యింత! కళ్ళనుంచి జల జల రాలే కన్నీటి బొట్లుతో తలగడ తడిసిపోయింది

దుఃఖంతో తలపైకెత్తింది రాధ టేబుల్ మీద ఫణీంద్ర డైరీ వెక్కిరిస్తున్నది. అందులోనే దాచాడు సుధని ఈ రహస్యం యింకా యిలా కొనసాగకూడదు ఆ సుధ ఎవరో చూడాలి! చూడాలి!

ఆతృతగా డైరీ అందుకొంది రాధ. మొదటిపేజీలో ఫణీంద్రఫోటో, రెండోపేజీ తిప్పింది అంతే! నిశ్చేష్టురాలై అలానే వుండిపోయింది. అది — సుధ — ఫణీంద్రల ఫోటో, అందాలుచిందించే సుధ చిరునవ్వుతో—సినీస్టయిల్ మోడల్లో దిగియున్న ఫోటో! ఒక్క క్షణం అసూయావేశాలతో భగభగలాడింది. ఆమెహృదయం ఫోటో వెనక ఫణీంద్ర వ్రాతకన్పించింది — "నా సుధ నేను" అని రాసివుంది — అంతే! ఆ డైరీని అలానే వదిలేసి — మంచం మీద వాలిపోయింది బావురుమంటూ.

*

స్కూటరు పార్కు చేసిన ఫణీంద్రకి గుమ్మంలో రాధ కన్పించక పోయే సరికి ఆశ్చర్యం వేసింది. ఏది ఏమయినా — తన స్కూటరు శబ్దం విని — గుమ్మంలోకి పరుగెత్తుకు వచ్చే చిరునవ్వులతో ఆహ్వానించే రాధ యీ రోజులేదు సరికదా యింటికి తాళం పెట్టి వుంది. హడావిడిగా గుమ్మంలో అడుగుపెట్టిన ఫణీంద్ర ప్రక్కవాళ్ళని అడిగాడు రాధ గురించి

"వాళ్ళ నాయనమ్మగారు పోయారట నాయినా మీకు యీ ఉత్తరం తాళాలు యిమ్మని చెప్పి — ఓ గంటక్రితమే వెళ్ళిపోయింది పాపం" సాగదీసింది ప్రక్కింటి ముసలావిడ!

"నాయనమ్మ చావటం ఏమిటబ్బా! అసలు

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధవైద్యం



వరిబీజం(బుడ్డ), హెర్నియా, మూత్రవ్యాధులు, హస్తప్రయోగం వలన అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి శుక్లనష్టము, నపుంసకత్వము, చర్మవ్యాధులు ఆపరేషన్ లేకుండా నయం చేయబడును. రండి!

శ్రీ బాలాజీ వైద్యశాల,
డా॥ దేవర, టి. బి. రోడ్, ఫోన్. నం1, తెనాలి
బ్రాంచి 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17

SUVARNA

రాధకి నాయనమ్మ లేనరున్నారు గనుక!" అనుకుంటూ తాళం తీసి, లోనికివచ్చిన ఫణీంద్ర కవరు చూచాడు

ప్రియమయిన —ఫణీంద్రా!

ఇపుడు మిమ్మల్ని అలా సంబోధించా లనిపించటంలేదు — మీరు నాకు చేసిన మోసం తలుచుకుంటేనే అసహ్యం వేస్తున్నది. మీరంటే కానీ తాళి కట్టిన భర్తగా మిమ్మల్ని గౌరవించటం నా విధి — కానీ ఆత్మాభిమానాన్ని చంపుకొని మీరు చేసిన అన్యాయాన్ని మరిచి — మిమ్మల్ని ప్రేమించలేను. యింతకాలం — మీ కల్లబొల్లి మాటలకు మోసపోయి— నన్నే మీరు సర్వంగా భావించి — ప్రేమిస్తున్నారని భావించినా అదృష్టానికి మురిసి పోయా. కాని, యిపుడని పిస్తున్నది — నా అంత దురదృష్టవంతురాలు వుండదని.

నేను వున్నా లేకున్నా — మీనయిన అమృత "సుధ" మీకుంది మీ కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తూ — పెళ్ళయినా కూడా మిమ్మల్ని మరిచి పోలేని మీ అందాలరాణి పాపం ఆవేదనతో రాసిన ఉత్తరం టేబుల్ మీద పెటాను చదువు కోండి — అంత అలా ప్రేమించినా ప్రేమమూర్తిని మరువలేక పాపం డైరీ మొదటి పేజీలో పెట్టుకొని మరీ పూజిస్తున్నారు మరి నేనెందుకు అడు గోడగా మీకు? అందుకే వెళ్ళిపోతున్నా—నాతో కల్లబొల్లి మాటలు చెప్పి యింకా మీరహస్యాలు కప్పిపెట్టాలని ప్రయత్నించకండి— మీరిచ్చిన చనువుతో మీ ఉత్తరం చదివాను— సామాన్యంగా ప్రతి మనిషికీ వుండే బలహీనతతో — మీ వ్యక్తిగతమయిన డైరీలో దాచిన మీ ఫొటో చూశాను ఇందుకు క్షమించండి నేనిలా హఠాత్తుగా యిల్లువదలటం యిరుగుపొరుగు వాళ్ళకి అనుమానం వచ్చి మన భాగవతం తెలిసిపోతుందని నాకు లేని నాయనమ్మను చంపి ఆసాకుతో మా యింటి ఎయలు దేరాను మీ ప్రేమ స్వరూపిణి అందించే "సుధా" రసంలో — నన్ను మరిచి పోగలరు మరిచిపొండి.

అభాగ్యురాలు
"రాధ"

ఉత్తరం చదివిన ఫణీంద్రకి చిరునవ్వు వచ్చింది, తన ప్లాను సక్సెస్ అయినందుకు సంతోషించాడు.

"పిచ్చి రాధీ! ఇంత కోపమా? భలే పని చేశావే!" అనుకొంటూ హడావిడిగా బయలుదేరాడు స్టేషనకి—

వాల్తేరు స్టేషన్ హడావిడిగా వుంది. "మద్రాస్ హౌరా ఎక్స్‌ప్రెస్ కొద్ది నిముషములలో బయలుదేరబోవుచున్నది" అన్న శుద్ధ గ్రాంధికభాష యనౌన్స్‌మెంట్ విన్పడింది ఫణీంద్రకి. ఒగరుస్తూ ప్లాట్‌ఫారం మీదకు పరుగెత్తి ప్రతీ కంపార్టుమెంట్లూ వెదకటం ప్రారంభించాడు

"రాధీ!" ఒగురుస్తూ రాధను సమీపించిన ఫణీంద్రని చూసి తలపక్కకు తిప్పేసుకుంది రాధ. ఆమె కళ్ళు కోపంతో—నిప్పులు కక్కుతున్నాయి — ఉదయనుంచీ కన్నీరు కార్చిన కళ్ళు కొంచెం ఉబ్బి ఎర్రగా వున్నాయి. అంత కోపంలోనూ — తీరని దుఃఖంతో ఆమె కళ్ళలో నీళ్ళు నిలిచి—బొట బొట రెండుబొట్లు క్రిందపడ్డాయి

"ఎందుకు రాధా బాధపడతావు? డెబ్బయి ఏళ్ళు నిండిన నాయనమ్మ — పోయిందంటే— బాధపడటం ఎందుకు? అదృష్టవంతురాలు. వెళ్ళిపోయింది"... . అతని మాటలకి అవమానంతో ముఖం ఎర్రబడింది రాధకి—అతనెందుకలా వెటకారంగా చెప్పిపొడుస్తున్నాడో అర్థం కాలేదు రాధకి

"చూడు రాధీ! బయలుదేరిన దానివి ఎలాగూ బయలుదేరావు! ఓ రెండురోజులు మీ యింట్లో రెస్టు తీసుకొని — హాయిగా

గడిపి వచ్చేయ్ ." అని నెమ్మదిగా రాధ చెవిలో చెబుతూ — కదులుతున్న బండితో నడుస్తూ — ఓ పేకెట్టు అందించాడు ఫణీంద్ర. వేగాన్ని అందుకుంటున్న బండితో — మరి నడవలేక "ఒకే ; రాధా ! అందులో లెటరు వుంది చదువుకో ! వుంటా" అంటూ చేయి వూపాడు నవ్వుతూ.

అయోమయంగా పేకెట్ అందుకున్న రాధ విప్పింది ఆతృతగా. అందులో వున్న ఉత్తరం చదవటం ఆరంభించింది అంతకన్నా ఆతృతగా. "మై డియర్ రాధీ ! మై డియరెం ఫూల్ !

అంత ఉడుకుబోతు తనం అయితే ఎలా? అంత అసూయా? సుధతోనే వుంటే బొమ్మని నన్ను బెదిరించి వెళ్ళిపోతున్నావు కదూ! అలాగే తప్పకుండా వుంటా కాని నా "సుధ" గురించి పూర్తిగా తెలుసుకొనేందుకుగాను దీనితో నీకు యిస్తున్న డైరీలో మార్చి పదవ తేదీ చూడు ! చూస్తావుకదూ ! అది చదివి — నీవే నిర్ణయించుకో — మీ యింటి దగ్గర ఎంతకాలం వుండిపోతావో —

నీ ఫణీంద్ర

ఆతృతగా తిప్పింది డైరీలోని పేజీలు — మార్చి పది :— ఈ రోజు కాలేజీ వార్షికోత్సవం జరిగింది. సుధాకర్ ఒక నాటికలో లేడీ పాత్ర వేశాడు — వాడి మేకప్ చూసి అంతా వాడిని అమ్మాయే అనుకున్నారు — అమ్మాయిలు కూడా వాడి అందం చూసి అసూయ పడ్డారు — నాకనిపించింది — నిజంగా ఆ వేషంలో — ఏ అమ్మాయి అయినా వాడి అందంముందు తీసికట్టే అని —

మా ఫ్రెండ్స్ అందరికీ ఓ మంచి — ఆలోచన వచ్చింది — ఫంక్షన్ అయ్యాక — వాడితో తలొక ఫొటో తీయించుకున్నాం — చాలా ఆనందంగా గడించింది రోజు !

ఆశ్చర్యపోయింది రాధ !

మార్చి 12 : ఈ రోజు ఫొటోలు వచ్చాయి సుధాకర్ లేడీవేషంలో వుండగా — వాడితో తీయించుకున్న నా ఫొటో చూడముచ్చటగా వుంది సినీ స్టిల్‌లా తీయించుకున్న — మా ఫొటో చూస్తే — ఎవరయినాసరే — నేనూ నా ప్రియురాలు కలిసి తీయించుకున్న ఫొటో అనే భ్రమపడతారు — నాకు కాబోయే భార్యారత్నాన్ని — మొదటి ఏడు ఏప్రిల్ ఫూల్‌ని చేసి ఏడ్పించటానికి యీ ఫొటో ఎంతగానో ఉపయోగపడుతుంది ... యీ రోజునుంచి — సుధాకర్‌ని 'సుధ' అనే పిలుస్తున్నా ......

ఆశ్చర్యంతో మరి చదవలేక పోయింది రాధ. వాచీ చూసుకుంది. ఏప్రిల్ ఒకటి !

"అబ్బ ! నన్నెంతగా ఫూల్‌ని చేశావు మై డియర్ ! నన్నే ఫూల్‌ని చేయడమే కాకుండా రెండు రోజులు నీతో ఎడబాటు కల్పించావే !

"నిన్ను తప్పుగా అర్థం చేసుకొని, అది వేకంతో కాదు — తొందరపాటుతో - నేను తీసుకొన్న నిర్ణయానికి నీవు విధించిన శిక్ష ! డియర్ ? ఈ రెండు రోజుల ఎడబాటు ! నువ్వెప్పుడూ నావాడివే ! నావాడివే !" ఆనందంతో పరవశించిపోతూ డైరీని గుండెలకు హత్తుకొంది రాధ !

